


బుద్ధవనం అద్భుత నిర్మాణం




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శుక్రవారం 14 నవంబర్ 2025 పేజీలు : 14


### నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే

## కొనుగోలు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ నవంబర్ 13(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం ఆమె మునుగోడు లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ధాన్యం కొనుగోలు పరిశీలించారు. 17 శాతం తేమతో, తాలు, తరుగు లేకుండా. నాణ్యత ప్రమాణలతో వచ్చిన ...మిగతా 2లో



### రూ. 1.30 కోట్లతో పార్క్ అభివృద్ధి

... ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్, నవంబర్ 13 ( ప్రజా జ్యోతి ) : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నట్లుగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని 14 వ వార్డులో రూ. 1.30 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేస్తున్న కంఠమహేశ్వర కాలనీ పార్క్ కు గురువారం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్, 14వ వార్డు మాజీ కౌన్సిలర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, బత్తుల విప్లవ్, ఉడుగు రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



### యుద్ధ ప్రాతిపదిగిన సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల

## నిర్మాణ పనులు పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**హుజూర్ నగర్ నవంబర్ 13 (ప్రజా జ్యోతి)**

పేదవారి సొంటింటి కలను నేరెవెర్చేందుకు నిర్మిస్తున్న సింగిల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న సింగిల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణ పనులను ఇందిరమ్మ కాలనీ మొత్తం తిరుగుతూ గృహాలను, రోడ్లను అలాగే నిర్మాణంలో ఉన్న ...మిగతా 2లో

### కన్నుల పండుగ

## గరుడసేవ.



యాదగిరిగుట్ట నవంబర్ 13 (ప్రజా జ్యోతి):శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో స్వామి వారి గరుడ సేవ కన్నుల పండుగ నిర్వహించారు. గురువారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరైనారు. అర్చకుల వేదమంత్రాలతో నిర్వహించిన ఈ గరుడ సేవ పడమటి గోపురం నుంచి బయలుదేరి తిరువీధిలో గుండా సాగింది. వేదమంత్రాలతో అర్చకులు స్వామివారిని మాడవీధుల్లో ఊరేగించారు. స్వామి వారి గరుడ సేవలో హైదరాబాద్ దిల్సుఖ్నగర్ చెందిన భక్తులు డాక్టర్ సాయి.చంద్రప్, ప్రియ, నర్సింగ్ రావు గౌడ్, మాధురి, సతీష్, శ్రీజ వనజ తదితరులున్నారు.

### రోడ్డు భద్రత నియమాలపై ప్రతి ఒక్కరికి అవగాహన

## కలిగి ఉండాలి

2 ఎస్పీ శరత్ చంద్ర ప్రవార్



# బుద్ధవనం అద్భుత నిర్మాణం

## గుజరాత్ ఎంపీ కేసరిదేవ్ సిన్హా





**నాగార్జునసాగర్ నవంబర్ 13 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాగార్జునసాగర్ లో నిర్మించిన బుద్ధవనం అద్భుత నిర్మాణం అని గుజరాత్ బిజెపి పార్లమెంట్ రాజ్యసభ సభ్యులు కేసరిదేవ్ సిన్హా ఝూల అన్నారు. బుధవారం రాత్రి నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ చరిత వనములోని బుద్ధుని పాదాల వద్ద వందనం సమర్పించారు. అనంతరం మహాస్థూపం సమావేశం మందిరంలోని బుద్ధవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించారు. వీరికి బుద్ధవనం ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్ర బుద్ధవనం విశేషాలను, వివరాలను తెలియచేసి బుద్ధవనం కండువాలతో సన్మానం చేసి బుద్ధవనం బ్రోచర్లను అందజేశారు. బుద్ధవనం నిర్మాణంలో పాల్గొన్న వారి అందరిని ఆయన అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన దేశపు సంస్కృతితో పాటు చరిత్రలో ప్రాధాన్యత ఉన్న అంశాన్ని బుద్ధవనం ద్వారా పునర్ నిర్మించడం అభినందనీయమైన విషయమని అన్నారు. గౌతమ బుద్ధుని జీవితాన్ని కండ్లకు కట్టినట్లుగా బుద్ధ వనములో శిల్పాల ద్వారా చూపించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. ఆయనతోపాటు నల్గొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, బిజెపి యువమోర్చా నాయకులు శాంతి స్వరూప్ తదితరులు ఉన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామికి మూడు క్వింటాళ్ల చేతి రుమాల్ల బహుకరణ.



**యాదగిరిగుట్ట నవంబర్ 13(ప్రజా జ్యోతి):**

యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి సోలాపూర్ కు చెందిన భక్తులు మూడు క్వింటాళ్ల చేతి టవల్స్ ను బహుకరించారు. ఈ మేరకు గణేష్ రామ చందర్ కంతం అనే భక్తుడు 1500 చేతి టవల్స్ ను వి వెంకటేష్ గురువారం ఆలయ ఈవో కు అందజేశారు.

# నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి





## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

(మొదటి పేజీ తరువాయి)

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, జాప్యం చేయొద్దని, వర్షం కూడా లేనందున తేమ ను పరిశీలించి రైతులకు మేలు జరిగే విధంగా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. పి పి సిసెంటర్లో రైతులతో మాట్లాడుతూ ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగినారు. రైతులు ధాన్యం కొనుగోలు విషయంలో ఏ ఇబ్బంది లేదని చెప్పారు. పత్తి కొనుగోళ్ల పై ఆమె మాట్లాడుతూ రైతులు 12 శాతం వరకు తేమ వచ్చిన తర్వాత స్లాట్ బుక్ చేసుకోవాలని అప్పుడు పత్తి కొనుగోలు లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, జిల్లా సహకార అధికారి పత్య నాయక్, ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ నరేష్, సెక్రెటరీ సుఖేందర్, తదితరులు, ఉన్నారు.

# యుద్ధ ప్రాతిపదిగిన సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

(మొదటి పేజీ తరువాయి)



నీటి సంపూ,సెప్టిక్ ట్యాంక్,హాస్పిటల్ పనులు అలాగే విద్యుత్ సరఫరా లాంటి తదితర పనులు పరిశీలించడమే గాకుండా వేగవంతంగా నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ పట్టణంలో రామస్వామి గుట్ట వద్ద సింగిల్ బెడ్ రూమ్ ఇల్లులు మొత్తం 2160 మంజూరయ్యాయని బ్లాక్ కి 16 ఇండ్లు చొప్పున 135 బ్లాక్ లో నిర్మాణం చేపడుతున్నామని ఇప్పటికే 124 బ్లాక్ లలో 1984 ఇల్లులు పూర్తయ్యాయని, 11 బ్లాక్ లోని 176 ఇల్లులు స్లాబ్ పూర్తి అయి గోడల పనులు జరుగుతున్నాయని వాటిని త్వరగా పూర్తి చేస్తామని, సెప్టిక్ ట్యాంక్,రెండు నీటి సంపులు,సిసి రోడ్లు,డ్రైనేజీ పనులు పురోగతిలో ఉన్నాయని వివరించారు. అనంతరం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు ఏటీసీ ద్వారా మంచి నైపుణ్యాలు నేర్చుకొని ఉపాధి కల్పన పొంది జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, ఆర్ %డ% బి అతిధి గృహం నిర్మాణ పనుల పురోగతి పై అధికారులతో సమీక్ష నిర్వహించానని అన్నారు. జిల్లాలో భూ భారతి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ప్రతి రోజు భూ భారతి, ధాన్యం కొనుగోలు పై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు,హౌజింగ్ పిడి సిధార్థ, ఎంపిడిఓ సుమంత్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, డి ఈ జంగయ్య, డి టి నాగేందర్, ఏ ఈ సాయి రాం రెడ్డి,వర్క్ ఇన్స్ పెక్టర్ అబ్దుల్లా, పి ఏ సి ఎస్ సి ఈ ఓ వీరబాబు, సెంటర్ ఇంచార్జి హరీష్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# రోడ్డు భద్రత నియమాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

**ఎస్పీ శరత్ చంద్ర ప్రవార్**

**రోడ్డు ప్రమాదాల నివారణకు వినూతన రీతిలో అవగాహన**

**ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి**

చిట్యాల నవంబర్ 13(ప్రజా జ్యోతి ప్రతినిధి): రోడ్డు ప్రమాదాల నివారణకు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ వినూత్న కార్యక్రమం ద్వారా వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్నారు. నేషనల్ హైవే 65, చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం వద్ద "నీ వాహనం వేగంగా వెళ్తుంది కానీ నీ జీవితం ఆగిపోతుంది" అనే నినాదం ద్వారా యాక్సిడెంట్ కి గురైన కారును చూపుతూ హోర్డింగ్ ఏర్పాటు చేసి వాహనచోదకులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ హోర్డింగ్ ను గురువారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని వాహన చోదకులు అతివేగం తో ప్రయాణించడం, సీట్ బెల్టు పెట్టుకోవడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం, రాంగ్ రూట్లో ప్రయాణించడం మద్యం తాగి వాహనాలు నడపటం లాంటి అనేక తప్పిదాల వల్ల నిత్యం అనేక ప్రమాదాలకు గురై ఎంతో మంది క్షతగాత్రులు, మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. వాహన చోదకులు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ఇలాంటి హోర్డింగులు చూడడం వల్లన వేగ పరిమితి మించకుండా, సీట్ బెల్ట్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకుండా ఉండుటకు అవగాహన కలిగి ఉంటారని తద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని అన్నారు. వాహన దారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ రోడ్డుపైన ఉన్నటువంటి సూచికలను గమనిస్తూ సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలు గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రమాదాలు జరుగుటకు గల కారణాలు తెలుసుకొని వెంటనే తగు నియంత్రణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి, చిట్యాల సిఐ నాగరాజు, చిట్యాల ఎస్ఐ రవికుమార్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడిన సయ్యద్ రన్మియా సిపిఎం పార్టీ నుండి సస్పెండ్

**మఠంపల్లి నవంబర్ 13 (ప్రజాజ్యోతి)**

సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యుడిగా,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొనసాగుతున్న రన్ మియా పార్టీ,ప్రజాసంఘ వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడుతున్నందున పార్టీ ప్రాథమిక సభ్యత్వం,ప్రజాసంఘాల నుండి సస్పెండ్ చేస్తున్నట్టు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ తెలిపారు.గురువారం పార్టీ మండల కమిటీ సమావేశం శాఘంరెడ్డి జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ రన్మియా ఇటీవల



కాలంలో తాను సొంతంగా డబ్బులు వసూలు చేసుకోవడం,పార్టీ,సంఘం పేరుతో ఒక ప్రజా ప్రతినిధి వద్ద పదివేల విలువ చేసే టేబుల్ కుర్చీలు తీసుకొని వాటి నమ్ముకున్నట్టు పార్టీ దృష్టికి వచ్చిందన్నారు.ఆయనను ఈ విషయంలో అడిగిన నిర్లక్ష్యంగా సమాధానం చెప్పటం,పార్టీ ఎడల,పార్టీ నాయకులును వ్యక్తిగతంగా దూసిస్తూ మాట్లాడటం జరుగుతుంది.గత మూడు సంవత్సరాల నుండి ఆయన తన ధోరణి మార్చుకోవాలని పై కమిటీ నాయకులు,మండల కమిటీ చెప్పిన పెడచెవిన పెట్టాడని,పార్టీ అతనిని భరించలేని పరిస్థితుల్లో,పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి, ప్రజాసంఘం నుండి బహిష్కరిస్తున్నట్లు వెల్లడించారు.మండలంలో ఇద్దరు సిఐటియు ప్రజా సంఘం నుండి ఇతర సంఘాలకు వెళ్లినట్లు వచ్చిన వార్తల్లో ఆ ఇద్దరు గత అసెంబ్లీ ఎన్నికల్లోనే పార్టీ నుండి ఇతర పార్టీలకు వెళ్లారని,వారికి పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.నేటి నుండి పార్టీకి ప్రజా సంఘంకు రన్ మియాకు ఎటువంటి సంబంధం లేదన్నారు.ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్,సిఐటియు మండల కన్వీనర్ భూక్య శంబయ్య,మండల కమిటీ సభ్యులు నున్న గోపుల లక్ష్మమ్మ ,జాల తిరుపతయ్య, కంటుకోటయ్య,కే.వెంకటరెడ్డి,పొడిచెట్టి రాము ,డి. హరియా నాయక్,బి.సైదా,ఎం.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**కోదాడ టౌన్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి):**

న్యాయవాదులు పై దాడులు ఖండించాలని కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఉయ్యాల నర్సయ్య డిమాండ్ చేశారు.గురువారం కోదాడ కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించారు.ఈ సంఘటనను ఖండిస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవాదులు తమ విధి నిర్వహణలో భాగంగా సరెండర్ చేస్తుంటే, పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం శోచనీయమన్నారు. నిర్మల్ కోర్టులో ఒక కేసులో నిందితులను సరెండర్ చేస్తున్న న్యాయవాది అనిల్ కుమార్‌ను దుర్భాషాలాడుతూ కులం ప్రస్తావన తెచ్చి పోలీసులు దురుసుగా ప్రవర్తించారని, కోర్టు ప్రాగణంలోనే అతడి కారును ధ్వంసం చేయడం అత్యంత దారుణం అన్నారు. పోలీసుల దుశ్చర్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు.న్యాయవాదుల ఆత్మస్థైర్యం దెబ్బతీయడంలో భాగంగానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయ ంన్నాని, ఈ దాడులు న్యాయవ్యవస్థ, ప్రజాస్వామ్యంపై జరిగే దాడిగా భావించాలన్నారు. ఇలాంటి చర్యలను ప్రజలందరూ ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. అనిల్ కుమార్




కుటుంబానికి రక్షణ కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు నాగుబండి కృష్ణమూర్తి, వెంకటేశ్వరరావు, నయిమ్, హుస్సేన్, నవీన్, చలం, కె.మురళి, సీనియర్ న్యాయవాదులు తమ్మినేని హనుమంతరావు, రంజాన్ పాషా, ఈదుల కృష్ణయ్య, యశ్వంత్ రామారావు, ఉదారు శ్రీనివాస్, నాళం రాజన్న, రియాజ్, దొడ్డ శ్రీధర్, తాటి మురళి, గోవర్ధన్, మీరా, బాలయ్య, శరత్, పాషా, పాల్గొన్నారు.

# వెంకటరత్నం మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు

**మునగాల అక్టోబర్ 13 ప్రజా జ్యోతి**

మునగాల మండలం నేలమర్రి గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ రాంపంగు వెంకటరత్నం (80)మృతి బాధాకరమని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. వెంకటరత్నం మృతదేహంపై సిపిఎం పార్టీ కండువా కప్పి వారికి విప్లవ జోహార్లు అర్పించారూ.ఈ సందర్భంగా శ్రీరాములుఆయన మాట్లాడుతూ వెంకటరత్నం అక్షరాలు రాకున్నా తాను నమ్ముకున్న సిద్ధాంతం కోసం ఎర్రజెండా నాయకత్వాన అనేక ప్రజా పోరాటాలలో పేదల పక్షాన ప్రజలకు అండగా నిలిచి కష్టజీవుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండా పార్టీ మార్గమని కడవరకు కమ్యూనిస్టు గా ,తెలంగాణ సాహిత రైతాంగ పోరాట



వారసత్వ వారసులు అనేక పోరాటాల్లో ముందుండి నడిచిన వ్యక్తి వెంకటరత్నం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు బట్టుపల్లి ఉపేందర్, మండల వెంకటాద్రి, గోపయ్య ,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బి.రాంబాబు, జిల్లా నాయకులు బి.రామ్ చరణ్, సిపిఎం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బట్టుపల్లి సుందరయ్య ,బి.సుధాకర్, కే. కోటయ్య , మదర్ ,సికిందర్ ,మల్సూర్, బి నరేష్, రాములు ,వెంకటేశ్వర్లు, ఎస్కే నభి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామానికి భూమి దక్కే వరకు పోరాడుతాం

## ఇంటింటికి చందాలు వసూలు చేసి గుత్తా ప్రేమ్చందర్ రెడ్డికి ఇస్తాం

## గ్రామ ప్రజల కోసం ఎన్ని కేసులు పెట్టినా భరిస్తున్నాం

## భూ కేసులపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి చెప్పినా పట్టించుకోవడం లేదు

## సంస్థాన్ నారాయణపురం భూ పోరాట సమితి నాయకుల వెల్లడి

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 13, (ప్రజాజ్యోతి) :**




సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని మసీదు పక్కన గ్రామపంచాయతీ కి చెందిన స్థలం ఉందని, అట్టి స్థలాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి ఆక్రమించి అడ్డువచ్చిన తమపై కేసులు పెట్టి వేధిస్తున్నాడని సంస్థాన్ నారాయణపురం గ్రామ భూ పోరాట సమితి నాయకులు ఆరోపించారు. మండల కేంద్రంలోని మసీదు ప్రక్కనగల స్థలం విషయంలో గ్రామానికి చెందిన పలువురిపై గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి ఐదు రకాల కేసులు పెట్టి వేధిస్తున్నాడని వారు విమర్శించారు. గురువారం ఈ కేసుల విషయమై చౌటుప్పల్ కోర్టుకు వారంతా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ స్థలాన్ని గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి ఆక్రమించాడని ఈ విషయమై తాము అతనితో పోరాడుతున్నట్లు తెలిపారు. అవసరమైతే ఇంటింటికీ చందాలు వసూలు చేసి ఆ డబ్బులు గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి కి అప్పగించైనా సరే ఆ స్థలాన్ని కూరగాయల మార్కెట్ కోసం కేటాయింప చేస్తామని వివరించారు. ఈ స్థలం విషయంలో కాంగ్రెస్ పార్టీ నేత గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి తమపై పెట్టిన కేసుల గురించి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పలుమార్లు విన్నవించినా ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని ఆరోపించారు. గ్రామానికి ప్రజలకు కూరగాయల మార్కెట్ కు ఎంతో ఉపయోగపడే ఈ స్థలాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తాము వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. తమపై ఎన్ని కేసులు పెట్టినా ప్రజల కోసం భరిస్తామని భూమిని మాత్రం వదిలిపెట్టబోమని వివరించారు. వివిధ పార్టీలకు చెందిన భూ పోరాట సమితి నాయకులు చిలువేరు అంజయ్య, మందుగుల బాలకృష్ణ, తెలంగాణ బిక్షం, సురపల్లి శివాజీ, మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ, వలిగొండ యాదయ్య, రేవనపల్లి గోపాల్, ఉప్పల రాజయ్య, రాచకొండ గిరి, యాదయ్య, రమేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎం పి వో గా సుమలత

**నాగారం నవంబర్ 13 ప్రజా జ్యోతి.**



నాగారం మండల ఎంపీడీవో కార్యాలయం లో నూతన ఎంపీవో గా జి. సుమలత బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీవో గత కొన్ని నెలలుగా ఖాళీగా ఉన్నది. ఆమె ఇటీవలే వెలువడిన గ్రూప్ 2 ఫలితాలలో ఎంపీవో గా ఉద్యోగం సాధించి గురువారం నాగారం మండల లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బీమ్ సింగ్ కు జాయినింగ్ ఆర్డర్ ను అందజేశారు.

# కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి పోస్టర్ ఆవిష్కరణ వర్ధంతి సభను జయప్రదం చేయండి

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి)



పట్టణ కేంద్రంలో గురువారం రోజున సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ గొడపత్రికల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ పట్టణ కార్యదర్శి పగడాల శివ మాట్లాడుతూ నవంబర్ 19న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోతగల్ల నర్సింహా, గోరుగంటి ముత్యాలు, కొత్త బాబు యాదవ్, బొడ్డు కిషన్, గణేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానాట్యమండలి డివిజన్ స్థాయి మహాసభలను జయప్రదం చేయండి

## ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బి రాంబాబు



**మునగాల అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):**

ప్రజానాట్యమండలి 1943లో స్థాపించబడి నేటికీ 82 వసంతాలు అయిందని కావున ఈ నెల 16వ తారీఖున కోదాడ పట్టణంలో నిర్వహించే డివిజన్ స్థాయి మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలకు జిల్లా అధ్యక్షులు బచ్చల కూర రాంబాబు పిలుపునిచ్చారు. గురువారం నేలమర్రి గ్రామంలో మహాసభలను విజయవంతం చేయాలని కరపత్ర ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ అవిశ్రాంత ప్రస్థానం ప్రజానాట్య మండలి దేశంలోనే అత్యధిక సాంస్కృతిక బృందాలు ప్రజా కళా సైన్యం కలిగిన సంస్థగా ప్రజానాట్యమండలి తమరికి సుపరిచితమే ఈ సుదీర్ఘ ప్రయాణంలో మన ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1992లో జరిగిన సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమంలో ప్రజానాట్యమండలి పురుడుబోసుకుని అమరజీవి కామ్రేడ్ కారుపోతుల అంజన్న సారధ్యంలో సుమారు 5000 మంది కళాకారులు చదువురాని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దినదని,అనంతరం రాష్ట్రంలో జరిగిన సారా వ్యతిరేక ఉద్యమంలో కళాకారులు ఆటపాట వీధి నాటకాలతో ప్రచారం చేసి ప్రజలను చైతన్యవంతం చేసిందనీ, ప్రజానాట్యమండలి సమ భావన సంఘాల ఏర్పాటు చేయడంతో పాటు పాలన యంత్రాంగం ఆధ్వర్యంలో మూఢనమ్మకాలు సామాజిక అంశాలు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కళాజాతతో ప్రజలను ఆకట్టుకుందనీ, ఈ మధ్యకాలంలో యువతను చెడు మార్గం పట్టిస్తున్న డ్రగ్స్ పై ప్రజానాట్యమండలి తన కళారూపాలతో యువతను చైతన్యం చేయుటకు నడుం బిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి మాజీ డివిజన్ కార్యదర్శి బచ్చలకూర స్వరాజ్యం, కళాకారులు బి నాగమణి, బి మంగమ్మ, బి లింగమ్మ, బి ఎల్లమ్మ ,బి సురేష్, బి హరీష్, బి ప్రసాద్, డివైఎఫ్ఐ గ్రామ శాఖ అధ్యక్షులు బి సురేందర్, బి గోవర్ధన్ ,ఆర్ లక్ష్మి, బి భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే లైసెన్సులు రద్దు

- ఎస్ ఐ బండి.సాయి ప్రశాంత్



**హాలియా,నవంబర్13(ప్రజా జ్యోతి)**

మైనర్లకు వాహనాలు నడిపేందుకు ఇస్తే యజమాని పై కేసు నమోదు చేసి లైసెన్సులు రద్దుచేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హాలియా ఎస్ ఐ బండి.సాయి ప్రశాంత్ హెచ్చరించారు.గురువారం హాలియా పట్టణంలో జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్ ఆదేశానుసారం మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.మైనర్లు నడుపుతున్న 10 ద్విచక్ర వాహనాలను పోలీసులు సీజ్ చేశారు.మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం చలానాలు విధించారు. మైనర్ పిల్లలకు వాహనాలు నడిపేందుకు ఇవొద్దని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని,ప్రమాదం జరిగితే వాహన యజమాని పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. మరోసారి మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.హెల్మెట్ లేకుండా మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడపడం తప్పుడు నెంబర్లు ఏర్పాటు చేయడం ప్రజలకు ఇబ్బంది కలిగించేలా శబ్ద కాలుష్యాన్ని సృష్టించే విధంగా ద్విచక్ర వాహనాలు సైలెన్సర్ లను కలిగి ఉన్న వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నిబంధనలకు లోబడి నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేయాలి లేకపోతే వాహనదారుల పై కేసులు నమోదు చేస్తామని సూచించారు.

# నా భర్తను కాపాడండి.

**బతకాలి కానీ డబ్బు లేదు**

**దాతలే ఒక్కటే ఆశ.**

**ఒక కొడుకు పోయాడు**

**తండ్రి ప్రాణం నిలబెట్టండి.**

**ఒక చిన్న సహాయం ఒక కుటుంబాన్ని మళ్లీ బతికించగలదు.**

**ఒక ప్రాణం కాపాడటానికి మీ చిన్న సహాయం కూడా మహా విలువైనదే**

**మానవత్వం మనిషి గొప్ప ధర్మం కష్టంలో ఉన్నవారికి చేయూత ఇస్తే జీవితం అర్థవంతం అవుతుంది.**

**సంప్రదించాల్సిన నెంబర్లు:964067040 2,9866679981**







**కొండమల్లేపల్లి,నవంబర్ 13, (ప్రజా జ్యోతి):**

కొండమల్లేపల్లి మండలంలోని చింతకుంట్ల గ్రామపంచాయతీ దేశ్‌ముఖ్‌వారి కుంటకు చెందిన యేకుల త్రివేన్ కుటుంబం తీవ్ర ఆర్థిక మరియు మానసిక వేదనలో కూరుకుపోయింది. గత సోమవారం నకిరేకల్ నుంచి డియంకుంట గ్రామానికి ద్విచక్రవాహనంపై వస్తుండగా కనగల్ బ్రిడ్జ్ వద్ద అతివేగంగా ఆటో ఢీకొట్టడంతో తండ్రి%-%కొడుకులకు తీవ్రమైన గాయాలయ్యాయి.వెంటనే 108 అంబులెన్సులో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి పరిస్థితి విషమించడంతో నిమ్స్‌కు తరలించగా బాలుడు రూపస్‌ను వైద్యులు కాపాడలేకపోయారు.తండ్రి త్రివేన్ రెండు కాళ్లు, చేయి విరిగిపోవడంతో అత్యవసర శస్త్రచికిత్సలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.రోజువారీ కూలి చేసి జీవనం సాగించే ఈ కుటుంబం వద్ద ఒక్క రూపాయి కూడ లేకపోవడంతో ఉస్మానియా ఆసుపత్రిలో హడలిపోయిన స్థితిలో ఉన్నారు. చికిత్స ఖర్చుల కోసం ఏం చేయాలో అర్థం కాక కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.కాళ్లు కోల్పోయినా జీవనం నిలబడాలి కానీ చేతిలో పైసా లేదు. వీరి కుటుంబం నిరుపేద నేపథ్యానికి చెందడంతో, భారీ వైద్య ఖర్చులు భరించే స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో త్రివేన్ భార్య కన్నీరుమున్నీరై, మానవతావంతులు, దాతలు ముందుకు వచ్చి తమ కుటుంబానికి చేయూత ఇవ్వాలని వేడుకుంటోంది.దాతలు మాత్రమే మా బతుకును కాపాడగలరు అని త్రివేన్ భార్య కన్నీటితో కోరుతోంది.గ్రామస్థులు, బంధువులు కూడా ఈ దుఃఖభారిత కుటుంబానికి మానవతా దృక్పథంతో సహాయహస్తం అందించాలని దాతలను అభ్యర్థిస్తున్నారు.సహాయం అందించాలని భావించే దాతలు కుటుంబాన్ని సంప్రదిస్తే ప్రాణం గెలిచే అవకాశం ఉందని స్థానికులు తెలిపారు. నెంబర్లు:964067 0402,9866679981.

# తిరుపతి వెంకన్న సేవలో శ్రీ పుండరీక భక్త సేవా సమాజం

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి)**

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానంలో జనరల్ సేవలు అందించేందుకు భూదాన్ పోచంపల్లికి చెందిన శ్రీ పుండరీక భక్త సేవ సమాజం టీం లీడర్ పొడుగు చంద్రకళ ఆధ్వర్యంలో గొట్టి పాముల ఉమారాణి, పొడుగు వెంకటేశం, నాయిని రేఖ, సముద్రాల ధనలక్ష్మి, పొన్న బాలమణి, నామీలే ప్రమీల, చెక్కిల రేణుక, దుడుక రాణి, దుడుక బాలాజీ, సుబ్బారు లత, చెక్కిల ఉపేంద్ర, కలకుంట్ల లావణ్య, కలకుంట్ల రమేష్, అందే లీలారాణి సేవలను అందిస్తున్నారని శ్రీ పుండరీక భక్త సేవ సమాజం భూదాన్ పోచంపల్లి అధ్యక్షులు చిట్టిమల్ల లక్ష్మీనారాయణ తెలియజేసారు.



# ఆటోలో వెళ్తూ.. ఆగం కావద్దంటూ

## ఆదర్శ విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, నవంబర్ 13(ప్రజాజ్యోతి):**

ఆ రూట్ లో ప్రతి 15 నిమిషాలకోసారి ఆర్టీసీ బస్సులు తిరుగుతూనే ఉంటాయి.. కానీ మహిళలకు ఉచిత బస్ పుణ్యమా అని కిక్కిరిసిన జనాలతో ఉండటంతో.. తుంగపాడు ఆదర్శ



పాఠశాల విద్యార్థులకు ప్రయాణం కష్టతరంగా మారింది.. దీంతో చేసేది ఏమీ లేక ఆటో లను ఆశ్రయిస్తూ పాఠశాలకు వెళుతున్న పరిస్థితి నెలకొంది. గురువారం కూడా యధావిధిగా పరిమితికి మించి ఆటోలో ఆదర్శ పాఠశాల కు వెళ్తున్న విద్యార్థులను అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే చూసి.. ప్రమాదకర రీతిలో వెళ్తున్న వారి పరిస్థితికి చలించి..తన వాహనాన్ని అడ్డుపెట్టి ఆటో ను ఆపి విద్యార్థులతోమాట్లాడారు. సమస్య తెలుసుకుని వెంటనే స్పందించి మిర్యాలగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ కు ఫోన్ చేసి పరిస్థితివివరించారు. విద్యార్థుల కోసం నిత్యం ఉదయం 8:30గంటలకు, సాయంత్రం 4:00గంటల సమయంలో ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలంటూ ఆదేశించారు. ప్రతినిత్యం రాష్ట్రంలో ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయని, విద్యార్థులు



పరిమితికి మించి ఆటోలో తరలి వెళ్ళటం శ్రేయస్కరం కాదన్నారు. తప్పనిసరిగా ఆర్టీసీ అధికారులు బస్సు ఏర్పాటు చేయాలని, ఏర్పాటును ప్రతి ఉదయం, సాయంత్రం తనకు వాట్సాప్ లో సమాచారం అందజేయాలని కోరారు. అనంతరం ఆదర్శ పాఠశాల వద్దకు వెళ్లి ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. రేపటి నుంచి ఉదయం మోడల్ స్కూల్ విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేస్తున్నట్లు విద్యార్థులందరికీ తెలియజేయాలని సూచించారు. ప్రమాదకర రీతిలో ఆటోలో ప్రయాణించటాన్ని అడ్డుకోవటానికి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సిబ్బంది పర్యవేక్షించాలని కోరారు. విద్యార్థుల పరిస్థితి చూసి ఎమ్మెల్యే స్పందించిన తీరుతో విద్యార్థులు, ఉపాధ్యాయులు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## బియ్యం పంపిణీ



**ఆలేరు ,నవంబర్ 13 (ప్రజా జ్యోతి).**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో ఇటీవల మరణించిన చీటకూరు యాదగిరి, ఆకుల యాదగిరి కుటుంబ సభ్యులను బీర్ల ఫౌండేషన్ చైర్మన్ అనిత గురువారం పరామర్శించి ఒక్కొక్కరికి 50 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మధు, నాయకులు ఆంజనేయులు, నాగరాజు ,అనిల్ ,మల్లయ్య, శ్రీశైలం, చంద్రయ్య, దశరథ ,సంతోష్ ఉదయ్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానమే అత్యున్నత దానం-అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదాన సేవ



**కొండమల్లేపల్లి,నవంబర్ 13, ( ప్రజా జ్యోతి):**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం రోజున మండల కేంద్రానికి చెందిన వద్యా శ్వేత%-%నవీన్ దంపతులు అయ్యప్ప స్వాములకు భక్తి శ్రద్ధలతో అన్నదానం నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు శ్వేత%-%నవీన్ దంపతులను అయ్యప్ప స్వాముల శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వామి చిట్టెడి ప్రభాకర్ రెడ్డి, భూతరాజు సత్తయ్య, బూడిద శ్రీనివాస్ యాదవ్, గుమ్మడవల్లి జనార్ధన్, బోడ అశోక్ యాదవ్, బత్తుల జంగయ్య, బత్తుల విజయ్, బోడ నగేష్, కుంభం రవి, రెడ్డి మల్ల శ్రీను, ఇమ్మడి రమేష్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ మిత్రునికి ఆర్థిక సాయం

వలిగొండ నవంబర్ 13 (ప్రజాజ్యోతి ప్రతినిధి)

మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ ఎల్లంకి రాజు,మాతృమూర్తి ఎల్లంకి అయిలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం వలిగొండ ప్రెస్ క్లబ్ సొసైటీ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ రాజు ను పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని కమిటి సభ్యులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వలిగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పెద్దిటి దామోదర్ రెడ్డి, కోశాధికారి రాపోలు పవన్ కుమార్,సలహాదారులు కదిరేణి సురేష్,సుక్క గణేష్,వడ్డెమను సురేష్, తదితరులు పాల్గొన్నారు



## చేనేత పరిశ్రమ పరిరక్షణ, హామీల అమలుకై జరిగే ధర్నాను జయప్రదం చెయ్యండి

**మోత్కూర్ నవంబర్ 13 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోనీ చేనేత పరిశ్రమ పరిరక్షణ, హామీల అమలు, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈ నెల 20 న చేనేత కమిషనర్ హైద్రాబాద్ వారి, కార్యాలయం ముందు జరిగే మహాధర్నాలో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపు నిచ్చారు. మోత్కూర్ మండల కేంద్రంలోని చేనేత భవనం ముందు ధర్నాకు సంబందించిన కరపత్రాలను చేనేత కార్మికులతో కలసి ఆవిష్కరించ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. చేనేత పరిశ్రమ పరిరక్షణ, కార్మికుల సంక్షేమాన్ని, ఇచ్చిన హామీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని విమర్శించ్చారు. ఎన్నడూ లేని విధంగా నూలు రంగులు ముడిసరుకులపైనే కాక, నేసిన బట్టలపై కూడ జీఎస్టీ పేరుతో పన్నులు వేసి మోడీ ప్రభుత్వ పదేండ్ల పాలనలో చేనేత రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని, హౌజ్ కం వర్క్ షెడ్, ఐసీఐసీఐ లోంబార్డ్, హెల్త్ ఇన్సరెన్స్ లాంటి అనేక సంక్షేమ పథకాలను బీజేపీ ప్రభుత్వం రద్దు చేయడమే కాక, చేనేత హైండ్లుమ్ బోర్డు కూడ ఎత్తివేసిందని అన్నారు. రాష్ట్రంలో చేనేత కార్మికులకు రుణమాఫి ప్రకటించి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తుందని, నిధులు కూడ విడుదల



చేసినట్లు ప్రకటన చేసిన ప్రభుత్వం, ఇప్పటికి అమలు చేయలేదని అన్నారు. నేతన్న భరోసా కాగితలకే పరిమితమైందని, సహకార వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని విమర్శించ్చారు. నేతన్న బీమా జాప్యం చేయకుండా మరణించిన వారి కుటుంబాలకు అందించాలని, చేనేత పై జీఎస్టీ పూర్తిగా తొలగించి, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణమాఫి, నేతన్న భరోసా అమలు చేస్తూ, త్రిఫ్ట్ ఆర్డి 2 బకాయిలను వెంటనే జమ చెయ్యాలని కోరుతూ, ఈ నెల 20 న జరిగే చేనేత కమిషనర్ కార్యాలయం ముందు నాంపల్లి హైదరాబాద్ లో జరిగే మహాధర్నాలో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యాక్షులు పోచం కన్నయ్య, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరపాటి రాములు, నాయకులు పసునూరి యాదయ్య, తాటి లక్ష్మణ్, గుర్రం అంబాదాసు, పోచం రాజు, తవిటి హరినాద్, కందుల వెంకన్న, రేగోటి సత్యనారాయణ, రేగిటి యాదగిరి, పసునూరి సురేష్, దోర్నాల మచ్చగిరి, ఏలూరి మచ్చగిరి, వేముల దశరద, బండారు వాసు, తదితరులు పాల్గొన్నారు.

# సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు





**చౌటుప్పల్, నవంబర్ 13 ( ప్రజా జ్యోతి ) :**

చౌటుప్పల్ మున్సిపాలిటీలో, చౌటుప్పల్ మండలంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాలలో కంటి పరీక్షలు చేయించుకోలేని వారికి గురువారం మరోసారి చౌటుప్పల్ పట్టణంలోని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. వ్యవసాయ పనుల దృష్ట్యా, వ్యక్తిగత కారణాల వల్ల మున్సిపాలిటీలో, మండలంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాలకు హాజరు కాని వారికి మరోసారి కంటి పరీక్షలు చేసుకునే అవకాశం కల్పించారు. దీంతో చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాలు, చౌటుప్పల్ పట్టణంలోని పలు వార్డుల నుండి కంటి సమస్యలున్న ప్రజలు క్యాంపు కార్యాలయానికి తరలివచ్చారు. 47 మంది కి డాక్టర్లు కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 27 మందికి కంటి ఆపరేషన్లు చేయాల్సి ఉన్నట్టుగా గుర్తించారు. ఆపరేషన్లకు ఎంపికైన వారిలో అనారోగ్య కారణాల వల్ల ముగ్గురు, వ్యక్తిగత కారణాల వల్ల మరో 5 గురు వెళ్లలేకపోయారు. మిగిలిన 19 మందిని కంటి ఆపరేషన్ల కోసం వెంటనే హైదరాబాద్ కి తరలించారు.

# భక్తుల సౌకర్యార్థం మంచినీటి బోరు ఏర్పాటు

బోర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**చౌటుప్పల్, నవంబర్ 13 ( ప్రజా జ్యోతి ) :**

చౌటుప్పల్ మండలంలోని వలిగొండ రోడ్డులో ఉన్న శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వాములు, భక్తుల సౌకర్యార్థం చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ తన సొంత నిధులతో వేయించిన బోర్ ను గురువారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. సొంత నిధులతో బోర్ వేయించిన విప్లవ కుమార్ గౌడ్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్, మొగుదల రమేష్ గౌడ్, తోర్పునూరి నర్సింహా, సందగళ్ళ సతీష్, పాక చిరంజీవి యాదవ్, తోర్పునూరి రవి, చెరుకు అశోక్, కళ్లెం నాగరాజు, చెవగొని మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి కథనానికి స్పందించిన 'దేవరకొండ హెల్పింగ్ హాండ్స్' ఎ చిన్నారి చింటూకు ఆర్థిక సహాయం

**దేవరకొండ, నవంబర్ 13, (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని కోల్మంతల్ పహాడ్ గ్రామపంచాయతీ మంత్రి తండకు చెందిన చిన్నారి చింటూ కన్నీటి జీవితం కథనం నవంబర్ 6న ప్రజా జ్యోతి పత్రికలో ప్రచురితమైన "చిన్నారి చింటూ కన్నీటి జీవితం" కథనం పాఠకుల హృదయాలను కదిలించింది. ఈ వార్తను చదివిన వెంటనే దేవరకొండ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులు ముందుకు వచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు. మంత్రియా తండాలో నివసిస్తున్న బాణావత్ చింటూ అనే చిన్నారి వికలాంగతతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న అసోసియేషన్ సభ్యులు, కోల్ ముంతల్ పహాడ్ మాజీ సర్పంచ్ రవి నాయక్,ప్రజా జ్యోతి మండల రిపోర్టర్ తో కలిసి తండాకు వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ తరపున రూ.15,000లను నగదుగా అందజేశారు. సంస్థ సభ్యులు మాట్లాడుతూ ప్రజా జ్యోతి కథనం చూసి మనసు ద్రవించింది. చింటూ లాంటి చిన్నారికి సమాజం తప్పకుండా తోడుగా నిలవాలి. ఇది మా చిన్న సహాయం మాత్రమే, ఇంకా అవసరం ఉన్నప్పుడు కూడా మేము అండగా నిలుస్తాం అని తెలిపారు. స్థానికులు,



గ్రామస్థులు హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ చూపిన సానుభూతిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులు అన్వేష్ రెడ్డి, సాయిచంద్ర, అంజి, రిషి, శివ, సుమన్, అజయ్ లతోపాటు కోల్ ముంతల్ పహాడ్ మాజీ సర్పంచ్ రవి నాయక్ గ్రామానికి చెందిన బాలు,లింగం యాదవ్,తదితరులు పాల్గొన్నారు. ప్రజా జ్యోతి ప్రచురించిన కథనంతో చిన్నారి కోసం ప్రారంభమైన ఈ సహాయక చర్య మరింత మందిని ముందుకు రావాలని ప్రేరేపిస్తుంది.

# నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం కృషి చేయాలి: సీఈ బాలస్వామి

**కొండమల్లేపల్లి, నవంబర్ 13(ప్రజాజ్యోతి):**

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తూ, సరఫరాలో ఎలాంటి అంతరాయం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి సూచించారు. గురువారం మండల కేంద్రంలో విద్యుత్ బిల్లుల వసూళ్లు, కార్యకలాపాల అమలు, సరఫరా నాణ్యత తదితర అంశాలపై డివిజన్ పరిధిలోని 10 మండలాల విద్యుత్ సిబ్బందితో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సీ.ఈ బాలస్వామి మాట్లాడుతూ సరఫరా వ్యవస్థను బలపరచడం, సాంకేతిక లోపాలను ముందుగా గుర్తించి చర్యలు తీసుకోవడం, వినియోగదారులతో సమన్వయం కలిగి పనిచేయడం అత్యంత



ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి వినియోగదారుడు బిల్లు పొందిన వెంటనే ప్రణాళిక ప్రకారం చెల్లింపులు పూర్తి చేయేలా అవగాహన కల్పించాలని సూచించారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించరాదని, కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు. సదస్సులో డీ.ఈ విద్యాసాగర్, ఏ.డీ.ఈలు సైదులు, సాగర్ రెడ్డి, ఏ.ఈ.దేవోజీనాయక్, అలాగే 10 మండలాల ఏ.ఈ.లు, జే.ఈ.లు, లైన్ ఇన్స్పెక్టర్లు, జే.ఎల్.ఎం.లు, ఎల్.ఎం.లు, ఆర్టిజన్లు పాల్గొన్నారు.



# చిన్న నిర్లక్ష్యం ప్రాణాల నష్టానికి దారితీస్తుంది

తుంగతుర్తి, నవంబర్ 13,(ప్రజా జ్యోతి):

ప్రజల ప్రాణాలను మించినవి లేవని, చిన్న నిర్లక్ష్యం నిండు ప్రాణాల నష్టానికి, కుటుంబ విచ్ఛిన్నతకి దారితీస్తుందని తుంగతుర్తి ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు, తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు సూచనలతో గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్స్, ప్రయాణికులకు వ్యవసాయ కూలీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలు సంభవించి ఒక్క ప్రాణం కూడా పోవద్దని ఉద్దేశంతో జిల్లా ఎస్పీ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో కుటుంబ పెద్ద చనిపోతే కుటుంబం రోడ్డున పడుతుందని తెలియజేస్తూ..ఆటో డ్రైవర్లు పరిమితికి మించి డబ్బులకు ఆశపడి ప్రయాణికులను రవాణా చేయవద్దన్నారు. అదేవిధంగా జీవన భృతిలో భాగంగా ఇతర గ్రామాలకు వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు, ప్రయాణించే వాహనాలను జాగ్రత్తగా నడపాలని తెలిపారు. ప్రయాణ సమయంలో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రయాణికులకు ఆటో డ్రైవర్స్ కు అవగాహన కల్పించారు. అత్యాశతో నియమాలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# యాదగిరిగుట్ట దేవస్థానానికి టికెట్ ప్రింటింగ్, క్యూఆర్ కోడ్ వ్యాలిడేషన్ పరికరాల వితరణ.



**యాదగిరిగుట్ట నవంబర్ 13(ప్రజా జ్యోతి జ్యోతి)**

:హైదరాబాద్ కు చెందిన కంట్రోల్ పి టెక్నో సొల్యూషన్స్ ప్రైవేట్ కంపెనీ, టీవీఎస్ ఎలక్ట్రానిక్స్ ప్రతినిధులు యాదగిరిగుట్ట దేవస్థానమునకు సుమారు రూ.50,000.00 ల విలువైన రెండు హాండ్ హెల్డ్ టికెట్ ప్రింటింగ్ , క్యూఆర్ కోడ్ వాలిడేషన్ పరికరముల ను వితరణ చేశారు. ఈ మేరకు గురువారం టీవీఎస్ ఈ టెక్నికల్ హెడ్ సరోజ్ కుమార్ సాహు టెంపుల్ ఈవో వెంకట్రావుకు అందజేశారు.ఈ రెండు పరికరముల లో ఒకటి రూ.150/- దర్శనముల టికెట్ స్కాన్ చేయుటకు, మరొకటి రూ.300/-ల బ్రేక్ దర్శన టికెట్ స్కానింగ్ నిమిత్తం వినియోగించుకోవచ్చు అన్నారు.ఈ సందర్భంగా టెంపుల్ ఈవో మాట్లాడుతూ ఈ ఆధునిక పరికరాల వినియోగం ద్వారా దేవస్థానంలో టికెట్ల ధృవీకరణ వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారి, భక్తులకు వేగవంతమైన సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు.

# భువనగిరి లో బీసీల ధర్మ పోరాట ధీక్షలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**యాదగిరి గుట్ట నవంబర్13(ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బీసీల ధర్మ పోరాట దీక్ష లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



పాల్గొన్నారు. రిజర్వేషన్లు ఎవరిచ్చే భిక్ష కాదు ఇది మా హక్కు అనే నినాదంతో ఈ దీక్ష చేశారు.బిసిలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్లు పెంచడానికి పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్ చేర్చాలని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య డిమాండ్ చేశారు.



# అంతర్రాష్ట్ర గంజాయి బ్యాచ్ పట్టివేత

## నలుగురు నిందితుల వద్ద 1.6కేజీల గంజాయి స్వాదీనం



**మిర్యాలగూడ, నవంబర్ 13,( ప్రజాజ్యోతి ):**

త్రిపురారం మండల కేంద్రం శివారులో అక్రమ గంజాయి రవాణాకు పాల్పడుతున్న నలుగురు ముఠా సభ్యులను అదుపులోకి తీసుకొని వారి వద్ద 1.6 కేజీల గంజాయి, మూడు సెల్ ఫోన్లు, 1100 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు మిర్యాలగూడ డిఎస్పీకే రాజశేఖర్ రాజు తెలిపారు. గురువారం మిర్యాలగూడ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను హాజరు పరిచి వివరాలు వెల్లడించారు. అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన పిల్లి మణికంఠ, మాడుగుల పల్లి మండలం పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన దండు వినోద్, బండి కోటేష్ లు గంజాయి మత్తుకు అలవాటు పడ్డారు. ఆంధ్రప్రదేశ్లోని పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి చెందిన కొమెర శివ తో పరిచయం ఏర్పడడంతో అతని వద్ద గంజాయి కావాలంటూ తెలిపారు. అతను తన స్నేహితుడైన మాచర్ల పట్టణానికి చెందిన చల్ల అంజి వద్ద గంజాయి కొనుగోలు చేసి సదరు నిందితులకు అందజేస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం మాచర్ల నుండి గంజాయిని తీసుకువచ్చిన శివ త్రిపురారం శివారులోని గంగదేవరమ్మ గుట్ట వద్ద నిందితులకు అందజేస్తుండగా పక్కా సమాచారం అందుకున్న త్రిపురారం పోలీసులు ఎస్సై కే నరేష్ ఆధ్వర్యంలో మెరుపు దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకొన్నట్లు తెలిపారు. కాగా ఈ కేసులో మరో కీలక నిందితుడు చల్లా అంజి పరారీలో ఉన్నట్లు తెలిపారు. కేసును చాకచక్యంగా ఛేదించిన హాలియా సీఐ సతీష్ రెడ్డి, ఎస్ఐకే నరేష్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ వీరయ్య, కానిస్టేబుళ్లు శ్రీను, చంద్రశేఖర్, నాగేశ్వరరావు, ఆర్ శ్రీనివాస్, హెూంగార్డులు రఫీ, చాంద్ పాషా, ఇబ్రహీం, కవితలను డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. గంజాయి వినియోగానికి రవాణాకు పాల్పడిన వారు ఎంతటి వారైనా కఠిన శిక్షిస్తామని డిఎస్పీ హెచ్చరించారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి

## ఎంపీ,రాజ్యసభ సభ్యులు దేవ్ సిన్హా జ్వాల

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 13(ప్రజాజ్యోతి):సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ని పురస్కరించుకొని ప్రజలలో జాతీయ సమైక్యతను,దేశభక్తిని పెంపొందించేందుకుగాను కేంద్ర యువజన వ్యవహారాలు,క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్ మరియు ఎన్ఎస్ఎస్ సహకారంతో గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోఏర్పాటు చేసిన "సర్దార్ 150 యూనిట్ మార్చ్" ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో జాతి నిర్మాణంలో యువతను ప్రోత్సహించడం,యువత ఆలోచనల ను ఆచరణలో పెట్టి దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా యూనిట్ మార్చ్ కు హాజరైన అధికారులు,విద్యార్థులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రమాణం చేశారు.ఈ యూనిట్ మార్చ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి బయలుదేరి



పి ఎస్ ఆర్ సెంటర్ మీదుగా సద్దల చెరువు వరకు కోనసాగింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు,సూర్యాపేట ఆర్డీవో వేణు మాధవ్,డీఎస్పీ ప్రసన్నకుమార్,జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి వెంకట్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య, యూత్ కో-ఆర్డినేటర్ రాజేష్,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి,విద్యార్థులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థులు చేయూత

**హాలియా,నవంబర్13(ప్రజా జ్యోతి)**

తాము విద్యా నేర్చుకున్న ప్రభుత్వ పాఠశాలకు సంపాదించిన సంపాదనలో ఎంతో కొంత చేయూత అందించాలని పూర్వ విద్యార్థులు లయన్స్ క్లబ్ ఆఫ్ నలగొండ నోబెల్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని యాచారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 2006-07 పదవ తరగతి పూర్వ విద్యార్థులు సుమారు రూ. 55 వేల రూపాయల విలువ చేసే 11 డ్యూయల్ డెస్క్ బెంచ్ లను గురువారం పాఠశాలకు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి,దంత వైద్యుడు ఓరుగంటి శ్రీనివాస్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.అనంతరం లైన్స్ క్లబ్ 320 డిస్టిక్ గవర్నర్ లయన్ రేపాల మదన్ మోహన్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థుల కోసం లయన్స్ క్లబ్ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డి పూర్వ విద్యార్థులు మాలే శంకర్ రెడ్డి,మక్కపాటి మనోహర్ కుందూరు పెద్దిరెడ్డి,లయన్స్ క్లబ్ సభ్యులు కర్నాటి విష్ణు,నోబెల్ అధ్యక్షులు సైదులు,కోశాధికారి అయ్యప్ప రెడ్డి,పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# లోటస్ టెంపుల్ లో రెండవ రోజు ఘనంగా పుష్కర వార్షికోత్సవాలు..

**యాదగిరిగుట్ట నవంబర్ 13(ప్రజా జ్యోతి):**

యాదగిరిగుట్ట లోని శ్రీమణిద్వీపేశ్వరీ విశ్వజననీ పరాశక్తి పీఠం,శ్రీవాసవి కన్యకా పరమేశ్వరీ దేవాలయం లో పుష్కర వార్షికోత్సవాలు రెండవ రోజు అంగరంగ వైభవంగా జరిగాయి...రెండవ రోజు పుష్కర వార్షికోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ఆలయంలో ప్రాతఃకాల పూజ,స్థాపితదేవతా పూజ,స్థాపిత దేవతా హెూమములు,మూల మంత్ర హెూమములు,మూల మంత్ర జపము,నవచండీ పారాయణములు నిర్వహించి శ్రీ సుదర్శన నారసింహ హెూమము,శ్రీలక్ష్మీనరసింహ







స్వామి వారి కళ్యాణ మహెూత్సవం తీర్థ ప్రసాద వితరణ కన్నుల పండుగగా నిర్వహించారు ఆలయ నిర్వాహకులు..వేద మంత్రాలు,మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా నిర్వహించారు..సాయంత్రం ప్రదోష పూజ మంగళ హారతి,అవధారయలు,మంత్ర పుష్పము,తీర్థ ప్రసాద వితరణ చేశారు..పూజల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు..పలువురు భక్తులు భజనలు,భక్తి గీతాలపాలనలు చేశారు...14 వ తేదీన ఉదయం 7 గంటలకు స్థాపిత దేవతా పూజ,ఉదయం 8 గంటలకు శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి మూలమూర్తికి పంచమృత నిజాభిషేకం,శత ఘటాభిషేకము,ఉదయం 10 గంటలకు రుద్రహెూమము,చండీ సప్త శతీ హావనము,మహాబలి నివేదన,మహాపూర్ణాహుతి,కుంభాభిషేకం,ధ్వజావరోహణము,ఋత్విక్ సన్మానం,మధ్యాహ్నం 1 గంటలకు అన్న ప్రసాద వితరణ చేయనున్నట్టు వెల్లడించారు ఆలయ అధ్యక్షుడు బెజుగం వెంకట నర్సయ్య..చివరి రోజు పుష్కర వార్షికోత్సవాలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తో పాటు పలువురు ప్రముఖులు హాజరు అవుతారన్నారు...లోటస్ టెంపుల్ లో జరిగే పుష్కర వార్షికోత్సవాలకు భక్తులు, స్థానికులు పెద్ద ఎత్తున్న తరలిరావాలని కోరారు..రెండవ రోజు పూజల్లో గౌరవ అధ్యక్షులు పొద్దుటూరి నరసింహారావు,అధ్యక్షుడు బెజుగం వెంకట నర్సయ్య,కార్యనిర్వాహక అధ్యక్షులు పొద్దుటూరి రాజేశ్వర్ రావు,ఉపాధ్యక్షులు బెజుగం శివకుమార్,ప్రధాన కార్యదర్శి ఉప్పల రమేష్,కోశాధికారి బచ్చు చండీశ్వర్,కార్యదర్శి ఉమ్మడి శ్రీనివాస్,భూపతి రాజు,రావూరి వెంకటేశ్వర్లు,కుంచకూరి మురళి,తిప్పిరిశెట్టి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు..

# టిప్పర్ ఢీ కొని బైక్ రైడర్ మృతి

**పాలకవీడు, నవంబర్ 13(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం మహంకాళిగూడెం గ్రామం కు చెందిన ఏర్పుల లింగయ్య తండ్రి యల్లయ్య, వయస్సు: 52 సం!! అను అతడు దామరచర్ల కు తన మోటార్ సైకిల్ టీ ఎస్ 29-5991 గల దానిపై వెళ్ళి మోటార్ సైకిల్ రిపేర్ చేయించుకొని తిరిగి ఇంటికి వస్తుండగా జానపాడు దర్గా గ్రామ శివారు లో గల అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ కి సమీపానికి చేరుకునే సమయానికి గరిడేపల్లి నుండి యాదాద్రి పవర్ ప్లాంట్ కు కంకర తో వెలుచున్న టీ ఎస్ -29-%ది%-3976 నంబరు గల టిప్పర్ ను నడుపుచున్న డ్రైవర్ తుమ్మకొమ్మ రాజేష్ తండ్రి వెంకన్న అను అతడు టిప్పర్ ను అతి వేగముగా అజాగ్రత్తగా నడిపి మృతుడు ఏర్పుల లింగయ్య మోటార్ సైకిల్ కు ముందు నుండి టక్కరు ఇవ్వగా ఏర్పుల లింగయ్య రోడ్డు పై పడగా తలకు, కుడి కాలు లకు బలమైన గాయాలు అయి తీవ్ర రక్త శ్రావం అయి అక్కడి కక్కడే మృతి చెందినాడు. మృతుని భార్య ఏర్పుల రాణి ఇచ్చిన ధరఖాస్తు పై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఎస్ ఐ రువ్వా కోటేష్ తెలిపారు.



# నాంపల్లి పీహెచ్సీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ప్రారంభం

నాంపల్లి,నవంబర్,13(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని వారం క్రితం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా సందర్శించి రోగుల వైద్య సేవలను , ఆసుపత్రి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమయంలో మండల వైద్యాధికారి డాక్టర్ భవాని సాగర్ ఆసుపత్రి నందు కమ్యూనిటీ హాల్ లేకపోవడంతో వైద్య సిబ్బంది పలు అంశాలపై చెట్ల కిందనే సమావేశాలు నిర్వహించేవారు. ఈ విషయాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ భవాని సాగర్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం సమర్పించారు. దీంతో జిల్లా కలెక్టర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ కొరకు రూ.10లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి, మంజూరు చేశారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు త్వరితగతిన వేగవంతం చేయాలని తెలిపారు. దీంతో గురువారం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య కొబ్బరికాయ కొట్టి ముగ్గు పోసి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ గోద యాదగిరి సంతాప సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**యాదగిరి గుట్ట నవంబర్13(ప్రజా జ్యోతి)**

యాదగిరిగుట్ట పట్టంలోని గుండ్లపల్లి గ్రామంలో అమరజీవి కామ్రేడ్ గోద యాదగిరి 26వ వర్ధంతి సభ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత సమావేశంలో పాల్గొన్నారు.

# ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను రవాణా చేయవద్దు

**సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 13(ప్రజాజ్యోతి):**

ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను రవాణా చేయవద్దు అని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు.గురువారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద జిల్లా ఎస్పీ నర్సింహా ఆదేశాల మేరకు పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో కళాబృందం చేత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజురోజుకు పట్టణంలో పెరుగుతున్న రద్దీకనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకున్నామని ప్రమాదాలు సంభవించకుండా ప్రణాళిక



ప్రకారం పని చేస్తున్నామని తెలిపారు.ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించాలని ఇతరులకు ఇబ్బందులు కలగకుండా వాహనాలను జాగ్రత్తగా నడపాలని సూచించారు. రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు.అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల చాలామంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని జాగ్రత్తగా ఉండాల ని కోరారు.ఆటోవాలాలు పరిమితికి మించి ప్రయాణికులను రవాణా చేయవద్దని ప్రమాదాల బారిన పడవద్దు అని కోరారు.



# రాజ్యాంగ సవరణ చేసైనా బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

### - బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్

### సబ్ కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్మ పోరాట దీక్ష

### మద్దతు తెలిపిన అఖిలపక్షాలు

**మిర్యాలగూడ, నవంబర్ 13,( ప్రజాజ్యోతి ):**




బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు గురువారం బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట దీక్ష కార్యక్రమంనిర్వహించారు. ఈ దీక్షకు అఖిల పక్ష పార్టీల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈసందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ బీసీ బిల్లు పెట్టాలని అన్నారు. బీసీ బిల్లును బీసీ ప్రధాని అయిన నరేంద్ర మోడీ ఆమోదించి బీసీల న్యాయమైన రిజర్వేషన్ల డిమాండ్ ను ఆమోదించాలన్నారు. దేశ జనాభాలు 60 శాతం ఉన్న బీసీలకు, 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అడ్డుపడటం అన్యాయమన్నారు. రాజ్యాంగ సవరణ చేసిన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ ),బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, మహేష్ గౌడ్ సందెనబోయిన జయమ్మ, బంటు కవిత,జానపాటి రవి,డాక్టర్ రాజు,బీజేపీ పట్టణ అధ్యక్షుడు బంటు గిరి,అంబేద్కర్ యువజన సంఘం కొమ్ము శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకుడుఎండి షోయబ్ మండల సోములు, పొదిలి శ్రీనివాస్,సయ్యద్ ఫరూక్, గాజుల శ్రీనివాస్ చిలుకూరి బాలు పోలగాని వెంకటేష్ వజ్రగిరి అంజయ్య నాయుడు సిపిఐ ధనుంజయ నాయుడు, దుర్గా భవాని, కలమ్మ కల్పన,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు గెలుపు కోసం నిరంతరం శ్రమించాలి

### క్రీడా పోటీలలో గెలుపోటములు సహజం

### పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టర్ చక్రపాణి

### విజేతలకు బహుమతుల ప్రధానం

### ముగిసిన జిల్లా స్థాయి క్రీడ పోటీలు

**నాగార్జునసాగర్ నవంబర్ 13 ప్రజా జ్యోతి**








విద్యార్థులు గెలుపు కోసం నిరంతరం శ్రమించాలి క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజం,పూర్వ విద్యార్థి డాక్టర్ చక్రపాణి అన్నారు,గురువారం నాగార్జున సాగర్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఈనెల11 నుండి 13 వరకు పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ అధ్యక్షతన ఘనంగా అండర్ 14,19 ఉమ్మడి జిల్లా క్రీడా పోటీలు నిర్వహించారు,క్రీడా పోటీలు ముగింపు కార్యక్రమానికి పాఠశాల పూర్వ విద్యార్థులు జపాన్ రీజనల్ మేనేజర్ డాక్టర్ చక్రపాణి,నితీష్ మునుగోడు సీఈవో కాలేజ్ ప్రిన్సిపల్ మదనాచారి లు ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడ పోటీలలో విజయం సాధించిన విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు, ఈ సందర్భంగా డాక్టర్ చక్రపాణి మాట్లాడుతూ క్రీడా పోటీల్లో గెలుపోట ములు సహజం,గెలుపు విద్యార్థులు నిరంతరం శ్రమించాలి క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్న ప్రతిసారి తమ నైపుణ్యతను పెంపొందించుకోవాలనరు,క్రీడలతో నే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గుర్తు చేశారు,ఈ క్రీడల్లో అండర్ 14 విభాగంలో నాగార్జునసాగర్ గురుకుల పాఠశాలకు చెందిన ఎం చరణ్ వ్యక్తిగతంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ఓవరాల్ ఛాంపియన్ షిప్ గా నిలువగా టీం ఓవరాల్ ఛాంపియన్షిప్ గా కూడా నాగార్జునసాగర్ నిలిచింది. అదేవిధంగా అండర్ 19 విభాగంలో వ్యక్తిగత ఓవరాల్ ఛాంపియన్షిప్ గా కొల్లి ముంతల పాడు పాఠశాలకు చెందిన శివలింగ స్వామి నిలవగా,టీం ఓవరాల్ ఛాంపియన్షిప్ గా మునుగోడు నిలిచింది. ఇక మార్చ్ ఫాస్ట్ అండర్ 19 విభాగంలో నాగార్జునసాగర్ జట్టు ప్రధమ స్థానాన్ని కైవసం చేసుకోగా ద్వితీయ స్థానంలో నాగారం జట్టు నిలిచింది. డిస్ ప్లే అండర్ 14 విభాగంలో నాగార్జునసాగర్ జట్టు ప్రధమ స్థానంలో నిలవగా మూసి జట్టు ద్వితీయ స్థానం తో సరిపెట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఏటిపి సంతోష్,డిప్యూటీ వార్డెన్ అజయ్ చంద్ర పాఠశాల ఉపాధ్యాయులు కళాశాల అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

**మిర్యాలగూడ, నవంబర్ 13,( ప్రజాజ్యోతి ):**



విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన సంఘటన మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపాడు లో గురువారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం గుండు సురేష్(27) పొలాల నుండి గడ్డిని ట్రాక్టర్ లో తీసుకువచ్చి ఇంటి పక్కన దింపే క్రమంలో విద్యుత్ సర్వీస్ కేబుల్ అడ్డురావడంతో పైకెత్తుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లగా హుటాహుటిని ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపినట్లు ఎస్సై తెలిపారు. మృతుని సోదరుడు గుండు రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అమీనాబాద్ లో ఐకెపి సెంటర్ ను, త్రిపురవరం జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీవో

**అనంతగిరి,నవంబర్ 13 (ప్రజాజ్యోతి):**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయాలని ఎంపీడీవో హరి సింగ్ సూచించారు. మండలంలోని అమీనాబాద్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం అకస్మికంగా తనిఖీ చేసి కొనుగోలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రైతులతో మట్లాడి వరి కొనుగోలు ప్రక్రియ,తేమ శాతం,తూకం విధానం,ధాన్యం నిల్వ సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే కేంద్రంలో తూకం యంత్రాలు సరిగ్గా పనిచేస్తున్నాయా,తగిన బస్తాల సరఫరా జరుగుతున్నదా అనే అంశాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు నిర్వహించాలని,తేమ శాతం ఆధారంగా నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యం ఎండబెట్టే ప్రదేశాలను పర్యవేక్షించి అవసరమైన సూచనలు,సలహాలు



చేశారు. రైతులు సమయానికి చెల్లింపులు అందేలా చర్యలు తీసుకోవాలని,కేంద్రాల్లో పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు. ట్యాబ్ ఎంట్రీ ల పనితీరును వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం త్రిపురవరం హైస్కూల్ లో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సౌజన్య,కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఓవర్‌లోడ్ ఆటోలపై కేసులు నమోదు

**కొండమల్లేపల్లి, నవంబర్ 13, (ప్రజా జ్యోతి):**

కొండమల్లేపల్లి పట్టణంలో గురువారం ఉదయం జరిగిన వాహనాల తనిఖీల్లో భాగంగా పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తున్న ఆరు ఆటోలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై అజ్మీరా రమేష్ తెలిపారు.పట్టణం పరిసర గ్రామాల ప్రజలు పత్తికూళ్లకు వెళ్లే సమయంలో ఓవర్‌లోడ్‌గా ఆటోలలో ప్రయాణం చేయడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, రోడ్డు నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రమేష్ హెచ్చరించారు.వాహనదారులు పోలీసుల తనిఖీలకు సహకరించాలని సూచించారు.

# ప్రతి షాప్ కి ట్రేడ్ లైసెన్సు అవసరం.



**ఆలేరు,నవంబర్ 13:(ప్రజా జ్యోతి)**

ఆలేరు పట్టణంలో ప్రతి షాప్ కి ట్రేడ్ లైసెన్సులు తప్పనిసరిగా తీసుకోవాలని ఆలేరు మున్సిపల్ కమిషనర్ బర్ల శ్రీనివాస్ షాపు యజమానులకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం ఆలేరు పట్టణంలో మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలన చేసి అనంతరం మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జగన్మోహన్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరి పరిస్థితి విషమం

**మునగాల అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)**

మునగాల మండలం ఆకుపాముల గ్రామ శివారులోని కోళ్ల ఫామ్ వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం సంభవించింది. సూర్యాపేట వైపు నుండి కోదాడ వైపు వెళ్తున్న డీసీఎంను వెనుక నుండి ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు వ్యక్తుల యొక్క పరిస్థితి విషమంగా ఉందని స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న మునగాల పోలీస్ స్టేషన్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108 సహాయంతో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించినట్లు సమాచారం.క్షతగాత్రులు కోదాడ మండలం తమ్మర గ్రామానికి చెందినవారుగా గుర్తింపు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





# రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన గురుకుల విద్యార్థులకు లక్ష నజరానా - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## జిల్లాస్థాయి స్పోర్ట్స్ మీట్ లో విజేతలకు బహుమతులు అందించి, సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే

**మిర్యాలగూడ, నవంబర్ 13,( ప్రజాజ్యోతి ):**

రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన గురుకుల విద్యార్థులకు లక్ష రూపాయల బహుమతి అందజేస్తానని ప్రకటించారు మిర్యాలగూడ







ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). గురువారం మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్ నగర్ లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాల, కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి స్పోర్ట్స్ మీట్ ముగింపు ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాల్గొని గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా మానసికంగా బలంగా ఉండేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయి అన్నారు. పోటీలను ఏర్పాటు చేసిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యకు అత్యధికప్రాధాన్యతనిస్తూ, విద్యా విధానాన్ని బలోపేతం చేసేందుకు అనేక రకాలుగా కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని ఉన్నత లక్ష్యాలతో క్రీడలతో పాటు చదువుల్లో కూడా పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చి పాఠశాలకు తల్లిదండ్రులకు మిర్యాలగూడకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. గురుకులంలో ఉన్న సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి సమస్య ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలు నాయక్, గురుకుల ఆర్ సి ఓ, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, బి ఎల్ అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# న్యాయవాదిపై పోలీసుల దాడిని నిరసిస్తూ కోర్టు విధుల బహిష్కరణ

**మిర్యాలగూడ, నవంబర్ 13,( ప్రజాజ్యోతి ):**

నిర్మల్ న్యాయస్థానం పరిసరాల్లో న్యాయవాది పి.అనిల్ కుమార్ వాహనాన్ని పోలీసులు ధ్వంసం చేసిన ఘటనను నిరసిస్తూ గురువారం మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నేతి సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ అలుగుబెల్లి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి, ధర్నా చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలిసుల అమానుష చర్య న్యాయవృత్తిఆత్మగౌరవం, స్వాతంత్ర్యం పట్ల నేరుగా చేసిన దాడిగాభావిస్తున్నా మన్నారు. ఈ దాడికి బాధ్యులైన పోలీస్ సిబ్బంది పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోనుటకు ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ మరియు బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ తక్షణమే స్పందించి బాధిత న్యాయవాదికి అండగా ఉండాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో న్యాయవాదులు కొంక వెంకన్న, గంగా భవాని, కర్ణం లింగయ్య, కుమార్ రెడ్డి, పెంటారెడ్డి, పలిరెడ్డి రమణా రెడ్డి,రెడ్డిపల్లి సైదులు, కిరణ్ కుమార్ రెడ్డి, ఉమా శంకర్, యల్లయ్య, ఆర్. భాస్కర్, గూడురు శ్రీనివాస్, పరమేష్,రంగారావు, పెదమాం కిరణ్,రమేష్ నాయక్, వాగ్యా, రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## బిసి ల ధర్మ పోరాట దీక్షకు మద్దతు పలికిన ఎమ్మెల్యే



**మిర్యాలగూడ, నవంబర్ 13,( ప్రజాజ్యోతి ):**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. గురువారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీల ధర్మ పోరాట దీక్ష కు రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్ తో కలిసి మద్దతు పలికారు. బీసీ నాయకులతోపాటు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్కు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీ అన్ని పక్షాల మద్దతుతో బిసి బిల్లును అసెంబ్లీలో ఆమోదించి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించి చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. కానీ రాష్ట్రపతి నెలలు గడిచిన బిల్లును ఆమోదించకపోవడం బిజెపి పార్టీ వైఖరికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో ధర్నా చేసిన కూడా బీసీ రిజర్వేషన్లు కల్పించడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. కావాలని బీసీ బిల్లును కాలయాపన చేస్తుందన్నారు. కేంద్రంలో మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి బండి సంజయ్లు బీసీ రిజర్వేషన్ బిల్లు పై అభిప్రాయం తెలపాలన్నారు. సామాజిక రాజకీయ రంగాలలో బీసీలు ఎదిగేందుకు తన పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్, గాధగోని మహేష్ గౌడ్, సందెన బోయిన జయమ్మ, బంటు కవిత, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, కొమ్ము శ్రీనివాస్, గాజుల శ్రీనివాస్ నాయుడు, పోలగాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్ల కై బీసీల ధర్మ పోరాట దీక్షలు

## బీసీ జేఏసీ జిల్లా నాయకులు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 13(ప్రజాజ్యోతి):బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని,రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్లో జిల్లా బిసి జేఏసీ ఆధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట దీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ దీక్ష ను ఉద్దేశించి బీసీ జెఏసి జిల్లా కోఆర్డినేటర్ చలమల్ల నర్సింహ, కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా,గ్రంథాలయం మాజీ జిల్లా చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హసేన్,బీసీ కుల సంఘల నాయకులు మాట్లాడుతూ జనాభా లో 60 శాతం ఉన్న బీసీ లను గత 80 సంవత్సరాల స్వాతంత్ర ములో అన్ని రాజకీయ పార్టీలు బీసీల ఓట్లు వేసుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను ఓట్లు వేసే యంత్రాలు లాగా చూస్తున్నారే తప్ప వారి సంక్షేమం కానీ అభివృద్ధికై కానీ ఏ ఒక్క పార్టీ కూడా ఇప్పటివరకు కృషి చేయలేదని,ఇప్పటికైనా పార్టీలకతీతంగా జెండాలు పక్కన పెట్టి అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకులు,అన్ని బీసీ కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాలు, ఏకమై పెద్ద ఎత్తున పోరాటాలు చేసి 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా వచ్చేవరకు కేంద్ర రాష్ట్రప్రభుత్వల పై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు సాధించుకుంటామని అన్నారు.ఈ ఉద్య మం ఇంతటితో ఆగదు రిజర్వేషన్లు ఇచ్చేవరకు మరో తెలంగాణ ఉద్యమ లాగా కొనసాగిస్తామని హెచ్చరించారు.ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి అఖిలపక్ష నాయకులని ఢిల్లీకి ప్రధాని వద్దకు తీసుకెళ్లి పార్లమెంటులో బీసీ బిల్లుని పెట్టమని ఒప్పించాలని అనీ అదే విధంగా కాంగ్రెస్ తెలంగాణలో ఎన్నికల ముందు ఇచ్చిన42% రిజర్వేషన్లు అమలుకై కేంద్రంలో ఉన్న ఇండియా కూటమిని కలిసి వారిని కూడా బిల్లుకు మద్దతు తెలుపమని ఒప్పించి ఈ పార్లమెంటు సమావేశాలలో బీసీ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేసి 9 షెడ్యూల్లో పేట్టించాలని అన్నారు.ఇలా కాకుండా కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పరంగా 42 శాతం ఇచ్చి ఎన్నికలకు పోతామంటే ఊరుకునేది లేదని బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.లేని యెడల ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలను కలుపుకొని 48 గంటల రాష్ట్ర బందును ప్రకటిస్తామని, హెచ్చరించారు, తెలంగాణలో బీసీల సత్తా ఏందో చూపిస్తామని అన్నారు.అదేవిధంగా రాజకీయ పార్టీలన్నీ కూడా బీసీ రిజర్వేషన్ ల పై స్పష్టమైన వైఖరి తెలియజేయాలని ఏ పార్టీ అయినా తన వైఖరిని స్పష్టంగా తెలియజేయకుంటే ఆ పార్టీని దోషిగా నిలబెట్టి ఎండ కడతామని అన్నారు.బీసీలారా ఇకనైనా కళ్లు తెరిచి పిడికిలి బిగించి బీసీ రిజర్వేషన్ల సాధనకై ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు,సిపిఎం జిల్లా నాయకులు మట్టపల్లి సైదులు, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమశంకర్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు, బండపల్లి శ్రీనివాస్ గౌడ్, సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా కార్యదర్శి బండారి దేవిడ్ కుమార్,టి యు డబ్ల్యూ జె ఐ యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ,భయ్యా మల్లికార్జున్,జైగౌడ్ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, నారా బోయిన వెంకట్ యాదవ్,రేణి కుంట్ల నరేందర్, కందాల భాస్కర్,జెల్లీ సత్యనారాయణ సలిగంటి నాగయ్య,గిలకత్తుల నాగమణి,అమరవాది శ్రావణి,ఆకుల లవకుశ,నేరెళ్ల మధు,కోడి లింగ యాదవ్ కోడిదల రాంబాబు,దాసరి దేవయ్య,కొండగడపల సూరయ్య, పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత



మిర్యాలగూడ, నవంబర్ 13,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మండలంలోని ఆలగడప గ్రామ శివారులో గురువారం ఎలాంటి అనుమతి లేని అక్రమ ఇసుక ట్రాక్టర్ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. ట్రాక్టర్ యజమాని డ్రైవర్ అయిన కత్తుల జగన్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్సై లక్ష్మయ్య హెచ్చరించారు.

# గంజాయి బ్యాచ్ పై రూరల్ పోలీసుల దాడి

**250 గ్రాముల గంజాయి పట్టివేత**

మిర్యాలగూడ, నవంబర్ 13,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మండలం గూడూరు శివారులో గురువారం గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద 250 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సీఐ పిఎన్ డి ప్రసాద్ తెలిపారు. నల్లగొండ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన షేక్ రియాజ్ ప్రస్తుతం గుడూరు గ్రామంలో ఉంటున్నారు. మిర్యాలగూడ పట్టణంలోని రవీందర్ నగర్ కు చెందిన కామాజీ వంశీ మరో ఇద్దరు నిందితులతో కలిసి గ్రామ శివారులోని యాదాద్రి వెంచర్ వద్ద గంజాయి సరఫరా చేస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో రూరల్ పోలీసులు దాడి చేసి ఇరువురు నిందితుల వద్ద గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సంఘటనలో పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపుకు చెందిన పులిజాల లక్ష్మీనారాయణ, ఆంధ్రప్రదేశ్లోని మాచర్ల పట్టణానికి చెందిన అమరలింగం అని నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించి దర్యాప్తు చేపట్టినట్లు సిఐ తెలిపారు. కేసును చాకచక్యంగా చేదించిన రూరల్ ఎస్సైలు ఎం లక్ష్మయ్య, ఏ సైదులు, ఏఎస్ఐ డి. రాములు నాయక్, కానిస్టేబుల్ ఎం సైదా, కే నరేష్, మహిళా కానిస్టేబుల్ కే ఉష, క్లూస్ టీం ఏఎస్ఐ ప్రభు మురళిలను ప్రత్యేకంగా అభినందించారు.

# భద్రత ఏర్పాట్లపై టెంపుల్ ఈవో సమీక్ష

**యాదగిరిగుట్ట నవంబర్ 13(ప్రజా జ్యోతి):**

యాదగిరిగుట్ట టెంపుల్ ఈవో పోలీసు శాఖకు చెందిన ఏసీపీ, ఎస్.హెచ్.ఓ. ఇతర భద్రతా సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూభక్తుల సేవే దేవస్థానం ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, ఆలయానికి వచ్చ ప్రతి భక్తుడికి ఎటువంటి ఇబ్బంది లేకుండా, శాంతి, భక్తి, సౌకర్యాలతో స్వామివారి దర్శనం పొందే విధంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా ఏర్పాట్లు, రద్దీ నియంత్రణ చర్యలు సక్రమంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.ఆలయంలో బ్యాగేజ్ స్కానర్లు, వాహనాల తనిఖీ వ్యవస్థల ఏర్పాటు పై కూడా చర్చించి, ఆలయ భద్రతకు సంబంధించిన ప్రధాన అంశాలను తక్షణమే పరిష్కరించాలని సీఎస్ఓ, స్థానిక పోలీస్ అధికారులకు సూచించారు. ఆలయ పరిసరాలలోని అన్ని లైటింగ్ వ్యవస్థలు సక్రమంగా పనిచేయాలని, ఏదైనా లోపం ఉంటే వెంటనే మరమ్మతు చేసి ఉపయోగంలోకి తేవాలని ఆదేశించారు, తద్వారా రాత్రి సమయంలో భక్తులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేలా చూడాలని సూచించారు.ట్రాఫిక్ సమస్యలను కూడా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాత్రి సమయంలో కొండపైన మరియు కొండక్రింద ఆలయ పరిసర ప్రాంతాల్లో పోలీసు పాట్రోలింగ్ కచ్చితంగా నిర్వహించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

